# తెలుగుప్రభ

మన భాష.. మన పత్రిక


teluguprabha.net

-TeluguPrabha

@TeluguPrabhaofficial

TS వైబ్రెంట్ ఎడిషన్ 4 pm

ఆదివారం 23-7-2023

GOVERNMENT OF TELANGANA

ABSTRACT

Minorities Welfare Department – Implementation of Economic Support Scheme with 100% subsidy for the Minority beneficiaries up to Rs.1,00,000/- (Rupees One Lakhs Only) - Orders – Issued.

MINORITIES WELFARE (ESTT.II) DEPARTMENT

G.O.Rt.No.78 Dated:23-07-2023

Read the following:-

1. Govt. Memo.No.4320/Estt-II/2017, dt.13.12.2022
2. From the Commissioner, M.W., T.S., Hyd., Lr.No.279/F/CMW/2018, dt.11.07.2023 together with the letter of the VC&MD, TSMFC, Hyd., Lr.No.2052/TSMFC/Direct Subsidy-ESS/2023-24 d.06.07.2023)

ORDER:

...of Telangana is committed to the Welfare and upliftment of ... formulated many novel schemes aimed at Social, ...tional Development among Minorities.

...airman & Managing Director, ...yderabad has requested to ...upees One Lakh Only) per ... same lines as B.C.Welfare ...ept., dt.06.06.2023.

... matter, hereby order to ...gible Minorities candidates, as ...s.1.00 Lakh (Rupees One Lakh ... following Guidelines:-

...ed in the Financial year 2022-23 ...hich are pending be considered in this ... sanction of 100% Direct Subsidy of ...ble beneficiary, to be executed through ... Finance Corporation.

... be called for from Christian Applicants for ...didates for extending financial assistance of ...% Direct Subsidy to be executed from the ... Minorities Finance Corporation.

...en to only one Member from a family.

... limit fixed for applicants is from 21 years to 55 ...

## కేసీఆర్ మరో కీలక నిర్ణయం

# పేదరికాన్ని పారదోలడమే లక్ష్యం

హైదరాబాద్, జూలై 23 (తెలుగుప్రభ)

**సంక్షేమ సారథిగా పేరుగాంచిన తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. దళిత బంధుతో సంచలనం సృష్టించి.. బీసీలకు రూ. లక్ష ఆర్థిక సాయం అందిస్తున్న కేసీఆర్ ఇప్పుడు మైనారిటీలకూ వరం ప్రకటించారు. బీసీలకు అందిస్తున్న తరహాలోనే మైనారిటీలకూ లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని పూర్తి సబ్సిడీతో అందచేయాలని నిర్ణయించారు. వెంటనే అమల్లోకి తెస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తద్వారా మైనారిటీల ఆర్థిక స్వావలంబన దిశగా దేశానికే ఆదర్శవంతమైన మరో చారిత్రక ఘట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరించింది.**

**కులమతాలకు అతీతంగా...**

ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ కేసీఆర్ మాట్లాడుతూ... కులమతాలకు అతీతంగా రాష్ట్రంలో పేదరికాన్ని పారదోలడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ఇప్పటికే అన్ని వర్గాల పేదలకు ప్రభుత్వం తోడ్పాటునందిస్తున్నట్లు వెల్లడించారు. మైనారిటీల అభివృద్ధి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేసీఆర్ పునరుద్ఘాటించారు. విద్య ఉపాధి సహా పలు రంగాల్లో ఇప్పటికే పలు పథకాలను అమలు చేస్తూ మైనార్టీల్లోని పేదరికాన్ని, వెనుకబాటును తొలగించేందుకు కృషి సాగుతోందన్నారు. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమర్థవంతమైన కార్యాచరణ సత్ఫలితాలను అందిస్తుందని సీఎం అన్నారు. భిన్న సంస్కృతులను, విభిన్న మత ఆచార సాంప్రదాయాలను సమానంగా ఆదరిస్తూ రాష్ట్రంలో గంగా జమునీ తహజీబ్ ను కాపాడే ప్రక్రియ కొనసాగుతూనే ఉంటుందని కేసీఆర్ మరోసారి స్పష్టం చేశారు.







# చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే

**రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా అలోక్ అరాధే ప్రమాణ స్వీకారం రాజ్‌భవన్‌లో అట్టహాసంగా జరిగింది. గవర్నర్ తమిళిసై, ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆ వేడుక చిత్రాల్లో కొన్ని..**

## తెలంగాణలో లై'సెన్స్' ఎక్కువే..

హైదరాబాద్, జూలై23(తెలుగుప్రభ):

కేంద్ర వార్షిక నివేదిక (201920) మేరకు రెండు తెలుగురాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ కంటే తెలంగాణలో డ్రైవింగ్ లైసెన్సులు ఎక్కువ సంఖ్యలో జారీ అయ్యాయి. 2020 మార్చి నెలాఖరు వరకు తెలంగాణలో డ్రైవింగ్ లైసెన్సులు పొందిన వారు 90.98 లక్షల మందికాగా, ఏపీలో లైసెన్సులు పొందినవారు 77.37 లక్షల మంది. తెలంగాణలో లైసెన్సులు పొందిన వారిలో మహిళల శాతం6.90 కాగా, ఏపీలో కేవలం 3.93 శాతమే ఉన్నారు. ఇక మహిళా డ్రైవర్లు తెలంగాణ లక్ష 1434 మంది ఉండగా,ఏపీలో 1251 మంది ఉన్నారు.

## బోరుబావిలో పడిన చిన్నారి..

### కొనసాగుతున్న సహాయక చర్యలు

బిహార్, జూలై 23 (తెలుగుప్రభ)

చిన్నారులు బోరుబావిలో పడి కలకలం సృష్టించిన ఘటనలో గతంలో చాలానే జరిగాయి. తాజాగా బిహార్‌లో ఓ చిన్నారి బోరుబావిలో పడిన ఘటన వెలుగుచూసింది. నలంద జిల్లాలోని కుల్ గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. చిన్నారి పొలంలో ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు బోరుబావిలో పడిపోయినట్లు తెలుస్తోంది. స్థానికులు అధికారులకు సమాచారం అందించడంతో వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఎన్ఆర్ఎఫ్ బృందాలతో చిన్నారిని వెలికితీసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

## పవన్ కళ్యాణ్‌కు బొత్స ట్యూషన్

విజయవాడ, జూలై23(తెలుగుప్రభ):

పవన్‌కళ్యాణ్‌కు ట్యూషన్ చెప్పేందుకు తాను సిద్ధమన్నారు ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ. రాష్ట్రంలో విద్యాశాఖపై తీరుపై తీవ్ర విమర్శలు చేసిన పవన్‌కళ్యాణ్‌కు కౌంటర్‌గా బొత్స ట్వీట్ చేశారు. టెండర్లన్నీ పారదర్శకంగా ఉన్నాయని, కోర్టు నియమించిన కమిటీల ద్వారానే టెండర్లు ఇచ్చామని, ఆవివరాలు పబ్లిక్ డొమైన్‌లోనే ఉన్నాయంటూ టెండర్లకు సంబంధించిన ఏడు అంశాల గురించి పేర్కొన్నారు. వాటి గురించి తెలియని పవన్‌కు తాను ట్యూషన్ చెప్పేందుకు సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. అయితే ఈ ఏడుఅంశాలపై పవన్ హోమ్‌వర్క్ చేయాల్సి ఉంటుందని షరతు విధించారు.



## పెద్దమ్మ ఆలయానికి కవిత కుటుంబం

జూబ్లీహిల్స్, జూలై 23 (తెలుగుప్రభ)

జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మ తల్లి ఆలయానికి ఎమ్మెల్సీ కవిత తన కుటుంబంతో సహా విచ్చేశారు. కుమారుడు ఆర్య జన్మదినం సందర్భంగా పూజలు చేశారు. కుటుంబ సమేతంగా పెద్దమ్మ గుడిలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్సీ కవితకు ఆలయ ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి స్వాగతం పలికారు. ఆర్య దేవనపల్లికి ఆశీర్వచనాలు ఇచ్చి.. తీర్థ ప్రసాదాలు అందజేశారు వేద పండితు. అనంతరం ఆలయానికి వచ్చిన పలువురు భక్తులతో కవిత ముచ్చటించి యోగక్షేమాలు తెలుసుకున్నారు.

## పరీక్షలు వాయిదా.. మళ్లీ ఎప్పుడంటే..!

హైదరాబాద్, జూలై 23 (తెలుగుప్రభ)

వర్షాల కారణంగా తెలంగాణ భూగర్భజలశాఖలో వివిధ నాన్‌గెజిటెడ్ పోస్టుల భర్తీకి చెందిన పరీక్షలు వాయిదా వేసినట్లు టీఎస్పీయస్సీ వెల్లడించింది. కొత్త తేదీలను త్వరలో ప్రకటిస్తామని కమిషన్ కార్యదర్శి అనితా రామచంద్రన్ పేర్కొన్నారు. కాగా ముందుగా ప్రకటించిన తేదీల ప్రకారం.. జులై 21న భూగర్భజలశాఖలో నాన్‌గెజిటెడ్ (ల్యాబ్ అసిస్టెంట్స్, జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్స్) పోస్టులకు సీబీఆర్‌టీ విధానంతో రాతపరీక్ష నిర్వహించాల్సి ఉంది. వర్షాల కారణంగా పరీక్ష వాయిదా వేశామని, పరీక్ష ఎప్పుడనేది త్వరలో ప్రకటిస్తామని కమిషన్ తెల్పింది. మరోవైపు ఉస్మానియా, జేఎన్‌టీయూ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పరిధిలో జరగాల్సిన సెమిస్టర్ పరీక్షలు కూడా వర్షం కారణంగా వాయిదా వేసిన సంగతి తెలిసిందే. వ్యవసాయ డిప్లొమా కోర్సులకు 21, 22 తేదీల్లో జరగాల్సిన రెండో విడత కౌన్సెలింగ్ కూడా వాయిదా పడింది.

## గాంధీభవన్‌లో టీపీసీసీ భేటీ..

హైదరాబాద్, జూలై 23 (తెలుగుప్రభ)



ఈసారి ఎలాగైనా అధికారంలోకి వచ్చేందుకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తెగ కష్టపడుతోంది. సమావేశాలు, పాదయాత్రలతో, పార్టీలోకి చేరికలతో హడావిడి చేస్తోంది. ఆదివారం కూడా టీపీసీసీ నేతలు గాంధీ భవన్‌లో సమావేశమయ్యారు. ఠాక్రే, రేవంత్‌రెడ్డి, ముఖ్యనేతలు హాజరయ్యారు. బస్సు యాత్ర, ప్రియాంక సభ, ఇతర పార్టీల నుంచి చేరికలపై చర్చించినట్లు తెలిసింది. త్వరలోనే మేనిఫెస్టో కమిటీతో పాటు మరికొన్ని కమిటీలను ప్రకటించి ఎన్నికల నేపథ్యంలో జనాల్లోకి వెళ్లేందుకు కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలుస్తోంది.

## 10 గంటలకు 10 నిమిషాలు..

### మంత్రి హరీశ్ రావు

హైదరాబాద్, జూలై 23 (తెలుగుప్రభ)

ఇంటి పరిసరాలు శుభ్రం ఉంచుకుని, దోమల నివారణకు అందరూ కృషి చేయాలని మంత్రి హరీశ్‌రావు సూచించారు. ప్రతి ఒక్కరూ ఆదివారం ఉదయం 10 గంటలకు 10 నిమిషాలు కేటాయించి కుటుంబ సమేతంగా ఇంటి పరిసరాలను, నిల్వ ఉండే నీటిని శుభ్రం చేసుకుందామని పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ (GHMC) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆదివారం ఉదయం 10 గంటలకు 10 నిమిషాలు.. దోమల నివారణ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. కోకాపేటలోని తన నివాసంలో 10 నిమిషాలు దోమల నివారణ కోసం ఇంటి పరిసరాలలో నిల్వ ఉండే నీరును స్వయంగా తొలగించి చెత్తను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వర్షాకాలంలో అంటు వ్యాధులు వ్యాపించే అవకాశం ఉంటుందన్నారు. మరీ ముఖ్యంగా ఇంటి పరిసరాలు శుభ్రంగా లేకున్నా, నీటి నిల్వ ఉండటంతో దోమలు ఎక్కువగా వ్యాపించే అవకాశం ఉంటుందని చెప్పారు. వాటి ద్వారా వచ్చే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులకు దూరంగా ఉండాలంటే దోమల నివారణకు అందరూ కృషి చేయాలని మంత్రి సూచించారు. పరిశుభ్రమైన పరిసరాలతో పాటు పరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకోవడం వల్ల సాధ్యమైనంత వరకు ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ, గ్రామ పంచాయతీల్లోని సిబ్బంది వీధులను శుభ్రం చేస్తున్నా.. మన ఇంటి పరిసరాలను మనం శుభ్రం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ దవాఖానల్లో టీ-డయాగ్నోస్టిక్స్ ద్వారా ఉచితంగా వైద్యపరీక్షలు చేస్తున్నదని వెల్లడించారు.

